


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
మే 14, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ ఐ. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## హైదరాబాదులో విషాద ఘటన... హాస్టల్ లిఫ్టులో చిక్కుకుని చిన్నారి మృతి

మహిళా హాస్టల్ గ్రిల్ లిఫ్ట్‌లో జుట్టు ఇరుక్కుని దుర్ఘటన

మృతురాలు పశ్చిమ బెంగాల్‌కు చెందిన బిస్తు ఘోష్‌గా గుర్తింపు

హాస్టల్ యజమాని, నిర్వాహకుడిపై నిర్లక్ష్యం కింద కేసు నమోదు

## మణిపూర్‌లో ఆగని హింస.. ముగ్గురు చర్చి ఫాదర్ల కాల్చివేత

మణిపూర్ కాంగ్‌పోక్పి జిల్లాలో ఘటన

మరో నలుగురికి తీవ్ర గాయాలు

సమావేశం ముగించుకుని వస్తుండగా వాహనాలపై దుండగుల దాడి

ఘటనను ఖండించిన కుకీ, నాగా సంఘాలు, సీఎం బీరేన్ సింగ్

హత్యలకు నిరసనగా పలు జిల్లాల్లో నిరవధిక బంద్‌కు పిలుపు





## క్రూయిజ్ నౌకలో నోరోవైరస్ కలకలం.. ఫ్రాన్స్‌లో 1700 మందికి క్వారంటైన్

ఫ్రాన్స్‌లో 'యాంబిషన్' క్రూయిజ్ నౌకలో నోరోవైరస్ కలకలం

సుమారు 50 మంది ప్రయాణికులకు వాంతులు, విరేచనాలు

నౌకలో ఒక వృద్ధుడు మృతి, వైరస్‌తో సంబంధం లేదన్న సంస్థ

1700 మందితో ఉన్న నౌకను తాత్కాలికంగా నిలిపివేసిన అధికారులు



## మోదీ కాన్వాయ్ కుదింపు

ఇంధన పొదుపు దిశగా ప్రధాని కొత్త సందేశం

గుజరాత్, అస్సాం పర్యటనల్లో తగ్గిన వాహనాల శ్రేణి

50 శాతం కాన్వాయ్
తగ్గించాలని ఆదేశాలిచ్చినట్లు సమాచారం

మోదీ బాటలోనే బీజేపీ సీఎంల పొదుపు చర్యలు

కార్‌పూలింగ్, ప్రజా రవాణాపై ప్రజలకు పిలుపు

ఈవీ వాహనాల వినియోగంపై ప్రభుత్వాల ప్రత్యేక దృష్టి

న్యూఢిల్లీ: ఇంధన వినియోగాన్ని తగ్గిస్తూ పొదుపు చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న సందేశంతో ప్రధాని నరేంద్ర మోదీ తన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఇంధన పొదుపుపై ప్రజలకు పిలుపునిచ్చిన మోదీ, ఆ దిశగా స్వయంగా చర్యలు ప్రారంభించినట్లు

(మిగతా 2వ పేజీలో)

## ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌కు ఔటర్ రింగ్ రోడ్లు

మెగా గ్రోత్ కారిడార్‌పై
సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు

పట్టణాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక
సిద్ధం చేయాలని ఆదేశం

భవిష్యత్ ఎయిర్‌పోర్టులను
దృష్టిలో పెట్టుకుని రోడ్ల నిర్మాణం

నల్లగొండ--యాదగిరిగుట్ట మధ్య
టెంపుల్ కారిడార్ ప్రతిపాదన

టూరిజం, అర్బన్
ప్లానింగ్‌పై ప్రత్యేక ఫోకస్

ఈవీ వాహనాలు,
సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వ దృష్టి




హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణ ప్రాంతాలను భవిష్యత్ వృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం మెగా గ్రోత్ కారిడార్ ప్రణాళికను వేగవంతం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్ పట్టణాభివృద్ధి, రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో మెగా గ్రోత్ కారిడార్ ప్రణాళికపై జరిగిన సమీక్ష సమావేశంలో సీఎం ఈ నిర్ణయాలు ప్రకటించారు. సమావేశంలో సీఎంఓ కార్యదర్శి మాణిక్‌రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డాక్టర్ టి.కె. శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ దేవేందర్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ నగరాల అభివృద్ధికి ఔటర్ రింగ్ రోడ్లు అత్యంత కీలకమని సీఎం పేర్కొన్నారు. భవిష్యత్తులో రాబోయే ఎయిర్‌పోర్టులను దృష్టిలో ఉంచుకుని రోడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ ప్రాంతాల్లో పారిశ్రామిక, వాణిజ్య, రవాణా విస్తరణకు అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సీఎం స్పష్టం చేశారు. పట్టణాభివృద్ధి ప్రణాళికల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్లు, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని



## సిట్‌కు బండి భగీరథ్ లేఖ

విచారణకు శుక్రవారం హాజరవుతానన్న నిందితుడు

కీలక ఆధారాలతో వస్తానని సిట్‌కు సమాచారం

రెండు రోజుల గడువు ఇవ్వాలని పోలీసులకు విజ్ఞప్తి

వ్యక్తిగత కారణాలతో నేడు హాజరు కాలేనన్న భగీరథ్

పోక్సో కేసు దర్యాప్తులో వేగం పెంచిన సిట్

సుమోటోగా కేసు స్వీకరించిన బాలల హక్కుల కమిషన్

హైదరాబాద్: పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు లేఖ రాశారు. విచారణకు పూర్తిగా సహకరిస్తానని పేర్కొంటూ, ఎల్లుండి (శుక్రవారం) విచారణకు హాజరవుతానని అందులో తెలిపారు. తన వద్ద ఉన్న కీలక ఆధారాలు, అవసరమైన పత్రాలతో విచారణకు వస్తానని వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన సిట్ భగీరథ్‌ను బుధవారం మధ్యాహ్నం 2 గంటలలోపు పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే వ్యక్తిగత కారణాలతో నిర్ణీత సమయంలో హాజరు కావడం సాధ్యం కాదని ఆయన లేఖలో



## జిన్‌పింగ్ గొప్ప నాయకుడు.. చైనాతో అద్భుతమైన భవిష్యత్ ఉంటుంది: ట్రంప్

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను గొప్ప నాయకుడిగా అభివర్ణించిన ట్రంప్

బీజింగ్‌లో ఇరు దేశాధినేతల మధ్య కీలక శిఖరాగ్ర సమావేశం

జిన్‌పింగ్‌ను తన మిత్రుడిగా పిలవడం గౌరవంగా ఉందన్న అమెరికా అధ్యక్షుడు

చైనాతో తమకు అద్భుతమైన భవిష్యత్ ఉంటుందని ఆశాభావం

వాణిజ్యం వంటి అంశాలపై పెద్ద పురోగతి ఉండకపోవచ్చని అంచనా

## బంగారంపై పన్ను బాదుడు

బంగారం, వెండిపై దిగుమతి సుంకం 15 శాతానికి పెంపు

వెంటనే అమల్లోకి వచ్చిన కేంద్ర నిర్ణయం

జీఎస్టీతో కలిపి మొత్తం పన్ను భారం 18% దాటింది

రూపాయి పతనం, డాలర్ల ఒత్తిడితో కఠిన చర్యలు

అవసరం లేని దిగుమతులకు బ్రేక్ వేయాలన్న కేంద్రం

మోదీ పిలుపు తర్వాతే భారీ నిర్ణయం ప్రకటింపు



న్యూఢిల్లీ: దేశంలో పెరుగుతున్న బంగారం దిగుమతులు, రూపాయి విలువపై పెరుగుతున్న ఒత్తిడి, విదేశీ మారక నిల్వల క్షీణత నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బంగారం, వెండిపై దిగుమతి సుంకాన్ని భారీగా పెంచుతూ కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు 6 శాతంగా ఉన్న కస్టమ్స్ సుంకాన్ని 15 శాతానికి పెంచగా, ప్లాటినంపై 6.4 శాతంగా ఉన్న సుంకాన్ని 15.4 శాతానికి పెంచింది. బుధవారం నుంచే ఈ కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. ఈ సుంకాల పెంపుతో పాటు 3 శాతం జీఎస్టీ కూడా వర్తించనుండటంతో బంగారం, వెండిపై మొత్తం పన్ను భారం గణనీయంగా పెరిగింది. దీంతో దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మరింత ఎగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే అధిక ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొనుగోలుదారులకు ఇది పెద్ద షాక్‌గా మారింది. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల బంగారం కొనుగోళ్లను ఏడాదిపాటు వాయిదా వేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చిన రెండు రోజులకే కేంద్రం ఈ నిర్ణయం ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. అవసరం లేని దిగుమతులను తగ్గించి విదేశీ మారకద్రవ్య



## లిఫ్ట్ రోప్ తెగి కిందపడ్డ మంత్రి అడ్లూరి

అడ్లూరి లక్ష్మణ్‌కు
తృటిలో తప్పిన ప్రమాదం

ప్రైవేట్ ఆస్పత్రిలో ఒక్కసారిగా కుప్పకూలిన లిఫ్ట్

స్వల్ప గాయాలతో బయటపడ్డ మంత్రి

వెంటనే స్పందించిన సిబ్బంది.. చికిత్స అందజేత

వరుస లిఫ్ట్ ప్రమాదాలపై మళ్లీ ఆందోళన

# ఆపదలో రక్తదానం చేసిన 108 సిబ్బంది






వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన గర్భవతి భూక్యా గంగు భర్త లక్ష్మణ్ రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ వెళ్లిన తనకి రక్తం తక్కువగా ఉంది అని తెలిపిన వైద్యులు రెండు యూనిట్లు ఏ పాజిటివ్ బ్లడ్ అవసరం అని తెలిపారు. వెంటనే భర్త లక్ష్మణ్ చింతలూరు గ్రామానికి చెందిన జటోవత్ బాపురావు ను సంప్రదించగా చెలిమెల మల్లేశం కి సమాచారం ఇవ్వడం తో తెలిసిన వెంటనే స్పందించి తన స్నేహితునితో కలిసి వెళ్ళి రక్త దానం చేసిన 108 సిబ్బంది ఈఏంటీ చెలిమెల మల్లేశం పైలట్ తిప్పని శేఖర్. ఈ సందర్భంగా వీరిని పలువురు వీరిని అభినందించారు.

## పోలేపల్లి లో అక్రమ ఇటుకల బట్టీల పై చర్యలు తీసుకోవాలి

### గ్రామ పంచాయతీ సెక్రెటరీ నోటీసులు ఇచ్చిన లెక్క చేయని దళారి

### ఇటుక బట్టీలు దళారిపై చర్యలు తీసుకోవాలి

### ఎమ్మార్పీఎస్ చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు డిమాండ్



చందంపేట మే 13 వార్త మిర్రర్ ::

చందంపేట మండలం పోలేపల్లి స్టేజి మీద ఇటుక బట్టి పెట్టడానికి మండల రెవిన్యూ డిపార్ట్మెంట్ ఎలా పర్మిషన్ ఇచ్చింది మరియు విద్యుత్ డిపార్ట్మెంట్ కరెంటు ఏ విధంగా సప్లై చేస్తుంది పోలేపల్లి పాలకవర్గం ఇటుక బట్టి పెట్టడానికి ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదు మండలంలో పర్మిషన్ లేకుండా పాలకవర్గం పర్మిషన్ లేకుండా పోలేపల్లి గేటు మీద ఇటుకలను తయారు చేసి ఇక్కడ బట్టీలను ఎలా కాలుస్తారు అని గ్రామ ప్రజలు అడుగుతే యజమాని మీ ఇష్టం వచ్చినవారికి ఫిర్యాదు చేసుకోండి నేను అలానే నడిపిస్తా అనడం జరుగుతుంది ఇటుక బట్టీల ద్వారా వచ్చే పొగ గేటు కాడ నివసిస్తున్న ప్రజలకు,పోలేపల్లి గ్రామంలో నివసిస్తున్న ప్రజలు పీల్చుకోని ఊపిరితిత్తులు కరాబై అనారోగ్యానికి గురవుతున్నారు వాటి వాసనకు గ్రామ ప్రజలు క్యాన్సర్ మరియు వివిధ అనారోగ్యాల గురయ్యేఅవకాశం ఉన్నందున జిల్లా అధికారులు వెంటనే స్పందించి పోలేపల్లి గ్రామ ప్రజలకు న్యాయం చేయగలనీ వారు కోరారు.



## రుచి అగర్వాల్- చిన్నారి నేహెత్ పచ్చం జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో ప్రసాద వితరణ

### - నిరుపేదల కడుపు నింపితే భగవంతుడి ఆశీస్సులు ఉంటాయి- కపిల్ కుమార్ అగర్వాల్



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో రుచి అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అల్పాహార కార్యక్రమం నిర్వహించబడింది. చిన్నారి నెహెత్ పచ్చం పుట్టినరోజు సందర్భంగా మధ్యాహ్న భోజన వేడుక జరిగింది. పెద్దలు కూడా వారిద్దరికీ ఎంతో ఆనందంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, వారిద్దరికీ ఇంతకంటే గొప్ప ఆశీర్వాదం మరొకటి ఇవ్వలేమని, అందరి ముఖాల్లోని చిరునవ్వు ఈ సేవలో వారు ఎంత సంతోషంగా ఉన్నారో తెలియజేస్తోందని అన్నారు. కార్యదర్శి సచిన్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్, ఈసీ సభ్యులు సంజయ్ ధన్నావత్, పాకా సతీష్ యాదవ్ మరియు సునీల్ దరాడే కూడా కేక్ కట్ చేయించి వారిద్దరికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## అంచలంచెలుగా పూర్తి చేసుకుంటున్న అక్రమ నిర్మాణం

### - మున్సిపాలిటీ హాయంలో కూల్చివేశారు

### - గ్రేటర్ లో అంచలంచెలుగా పూర్తి చేస్తున్నారు

### - నాడు నేడు అధికారులు మాత్రం వాళ్లే

### - చర్యల పై ఎంఎంసి కమిషనర్,జెడ్సిలకు వినతి




**నాగారం, వార్త మిర్రర్, మే 13 :** ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధి నాగారం ప్రధాన రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా అంచలంచలుగా అక్రమ నిర్మాణం పూర్తవుతున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులకు విమర్శిస్తున్నారు. అనుమతులు లేని నిర్మాణాల వల్ల మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కు లక్షల్లో ఆదాయాన్ని గండి పడుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. సర్కిల్ కార్యాలయం కోతవేటు దూరంలో ప్రధాన రహదారిపై పాత నిర్మాణం పై అదనంగా మరి రెండు అంతస్తుల తో ఈ అక్రమ నిర్మాణం జరుగుతుందని అన్నారు. నాగారం మున్సిపల్ గా ఉన్నప్పుడు అక్రమ నిర్మాణం చేపడుతుంటే కూల్చివేతలు చేపట్టిన అధికారులు, కార్పొరేషన్ లో అక్రమం సక్రమమైందా అని వారు ఆపోతున్నారు. నాడు నేడు అధికారులు వాళ్లే అయినప్పటికీ ఈ తేడా ఏమిటని వారంటున్నారు. కార్పొరేషన్ గా మారిన తర్వాత నాగారం డివిజన్ పరిధిలో అడుగడుగున అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయని టిపిఎస్ చైర్మన్ ల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయా లేక వారి అండ దండలతోనే జరుగుతున్నాయని వారు ప్రశ్నిస్తున్నారు. డివిజన్ పరిధిలో ఇలాంటి నిర్మాణాలు వందల సంఖ్యలో ఉన్నాయని ఎమ్మెల్సీ ఆదాయానికి కోట్ల రూపాయల ఆదాయానికి గండిపడుతున్న అధికారం మామూళ్లతో సరిపెడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఘట్కేసర్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఉప్పల్ జోనల్ కమిషనర్, ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సకాలంలో స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని కార్పొరేషన్ ఆదాయానికి నష్టం కలగకుండా చూడాలని వారు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్న సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# చండూర్ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ గా ఎన్నికైన కల్లెట్ల చంద్రకళ- మారయ్య సగరకు చిరు సన్మానం

### ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మన్ననలను పొందాలి- గణేష్ సాగర్



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

చండూర్ భవాని నగర్ లో మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ గా ఎన్నికైన కల్లెట్ల చంద్రకళ–మారయ్య సగరను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపిన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో గొల్లూరి గణేష్ సాగర్, ప్రముఖ వ్యాపారవేత్త రాసాల కృష్ణయ్య సాగర్, సగర సంఘం నాయకులు బాకారం నరసింహ సగర, కల్లెట్ల ముత్యాలు సగర వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చండూరు మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ గా ఎన్నికైన ఈ అవకాశాన్ని మన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజల మన్ననలను పొంది భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని తెలిపారు

# రాచకొండ బ్రీత్ మౌంటెన్ రీ ట్రీట్ సెంటర్ లో చిన్నారులకు వేసవి శిబిరం

### - సిద్ధ సమాధి యోగ ఆచార్యులు రవీందర్ బాపూజీ ఆధ్వర్యంలో 21 రోజుల శిక్షణ శిబిరం





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం రాచకొండ గుట్టల మధ్యనున్న బ్రీత్ మౌంటెన్ రీ ట్రీట్ సెంటర్ అరబిందో ఆశ్రమంలో చిన్నారులకు వేసవి శిబిరం బుధవారం ప్రారంభించారు. సిద్ధ సమాధి యోగ ఆచార్యులు రవీందర్ బాపూజీ ఆధ్వర్యంలో కిషోరా సిద్ధ సమాధి యోగ శిక్షణ నిచ్చేందుకు అర్థమండలం 21 రోజుల శిక్షణా శిబిరాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. 10 నుంచి 16 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలకు ఈ శిబిరంలో ఆచార్య సౌజన్య లక్ష్మీ మాతాజీ ఆధ్వర్యంలో పలు అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ప్రశాంతమైన ప్రకృతి మధ్యన శిబిరంలో పాల్గొన్న చిన్నారులను తెల్లవారుజామున 4:30కే నిద్రలేపి సూక్ష్మ వ్యాయామాలు ధ్యానం యోగ సాధనలో శిక్షణ ఇస్తున్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన పదార్థాలతో అల్పాహారం భోజనం అందిస్తున్నారు. తాము తిన్న పల్లెలను తామే శుభ్రం చేసేలా అందరితో నేలపై సహపంక్తి భోజనం చేసేలా శిక్షణ ఇస్తున్నారు.చుట్టూ ఉన్న గుట్టలపై ట్రెక్కింగ్ చేయిస్తున్నారు. స్వచ్ఛమైన ప్రాణవాయువును పీలుస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ అడవిలో కాలిబాటన నడిపిస్తున్నారు. సెల్ ఫోను టీవీ తెరలకు అలవాటు పడకుండా కథలు చెబుతున్నారు పాటలు పాడిస్తున్నారు ఆటలు ఆడిస్తున్నారు సనాతన ధర్మం గురించి వివరిస్తున్నారు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేయిస్తున్నారు. 21 రోజుల శిక్షణలో పిల్లలను అంతర్గతంగా శుద్ధి చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు శిబిరం నిర్వాహకుడు రవీందర్ బాపూజీ తెలిపారు. బ్రీత్ అరబిందో ఆశ్రమం వ్యవస్థాపకుడు అరవింద్ రెడ్డి, మేనేజర్ సలాం ఆజాదులు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కల్లెట్ల పెద్ద మారయ్య మృతితో భవాని నగర్ లో తీవ్ర విషాదం

### - మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన -కల్లెట్ల మారయ్య సగర -కల్లెట్ల వెంకన్న సగర

### - అంతిమయాత్రలో పాల్గొన్న -సగర సంఘం నాయకులు, పలు పార్టీల నాయకులు మున్సిపల్ కార్పొరేటర్ లు బంధుమిత్రులు



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

చండూర్ పట్టణ కేంద్రంలో భవాని నగర్ లో సగర సంఘం నాయకులు కల్లెట్ల పెద్ద మారయ్య సగర అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పలు పార్టీల నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్ లు, సగర సంఘం నాయకులు, బంధుమిత్రులు తదితరులు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మారయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,కల్లెట్ల పెద్ద మారయ్య మృతి చెందడం బాధాకరం– చండూర్



మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ కల్లెట్ల చంద్రకళ– మారయ్య సగరకల్లెట్ల పెద్ద మారయ్య సగర మృతి చెందడం కుటుంబ పెద్దను కోల్పోవడం, పిలిస్తే పలికే నాయకున్ని కోల్పోవడం బాధాకరమని వారి కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు కాంగ్రెస్ నాయకులు కల్లెట్ల మారయ్య సగర, బ్రిక్స్ ఇండస్ట్రీ అధినేత కల్లెట్ల వెంకన్న సగర

**అంతిమయాత్రలో పాల్గొన్న సగర సంఘం నాయకులు**

భవాని నగర్ నుంచి పెద్ద మారయ్య అంతిమయాత్ర పురవీధుల గుండా స్మశాన వాటికకు చేరుకుంది ఈ అంతిమయాత్రలో నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా సగర సంఘం నాయకులు, పలు పార్టీల నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్ లు, పాత్రికేయులు, బంధుమిత్రులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# చండూర్ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ గా ఎన్నికైన కల్లెట్ల చంద్రకళ- మారయ్య సగరకు చిరు సన్మానం

### ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందాలి- గణేష్ సాగర్



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

చండూర్ భవాని నగర్ లో మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ గా ఎన్నికైన కల్లెట్ల చంద్రకళ–మారయ్య సగరను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపిన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో గొల్లూరి గణేష్ సాగర్, ప్రముఖ వ్యాపారవేత్త రాసాల కృష్ణయ్య సాగర్, సగర సంఘం నాయకులు బాకారం నరసింహ సగర, కల్లెట్ల ముత్యాలు సగర వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చండూరు మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ గా ఎన్నికైన ఈ అవకాశాన్ని మన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ప్రజా సమస్యలను అర్థం చేసుకొని, చట్ట పరిధిలో ఉంటూ వాటిని పరిష్కరిస్తూ, క్రమశిక్షణ, బాధ్యతతో వ్యవహరిస్తూ ప్రజల పట్ల గౌరవంగా ప్రవర్తిస్తూ సమిష్టి కృషితో అందరితో కలిసి, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొంది, భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని తెలిపారు

# సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులకు బీజేపీ అండగా ఉంటుంది : మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 13 :

సెంట్రింగ్ వ్యవస్థపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పేద, మధ్యతరగతి చిరు కాంట్రాక్టర్లు మరియు కార్మికులకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో ఎంతోమంది కుటుంబాలు సెంట్రింగ్ పనులపై ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రస్తుతం వారి పరిస్థితి ముందు గొయ్యి, వెనుక బావి అన్నట్టుగా మారింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రమాదాలు, ప్రాణనష్టాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు, హక్కుల సాధన కోసం బీజేపీ పూర్తి మద్దతు అందిస్తుందని భరోసా ఇచ్చారు. సెంట్రింగ్ కార్మికులు చేపట్టే ఆందోళనలు, బంద్ కార్యక్రమాలకు కూడా సంపూర్ణ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. బడా బిల్డర్లు మరియు సంబంధిత రంగాల వారు సెంట్రింగ్ కార్మికుల ఉద్యమానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమస్యలను కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి మరియు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు దృష్టికి తీసుకెళ్లామని, వారు కూడా కార్మికుల పోరాటానికి మద్దతుగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు



మరియు కార్మికుల సంఘం చైర్మన్ ఏ. యాదగిరి, అధ్యక్షులు అంజయ్య, అశోక్, ఎం. యాదగిరి, నరసింహ, రాము, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న బందుకు సహకరించాలి

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, కార్మిక శాఖ ఉప కమిషనర్ నీలమ్మ లను కలిసి వినతి పత్రం అందజేసిన గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు

ఎల్బీనగర్ 13 మే:గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న బందుకు సంబంధిత అధికారులు సహకరించాలని గ్రేటర్ హైదరాబాద్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. తమ యొక్క సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న బందుకు సంబంధించి రాష్ట్ర కార్మిక శాఖఉపకమిషనర్ ఎం.నీలమ్మని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తాము చేపట్టబోతున్న నిరవధిక బంధు కార్యక్రమానికి సంపూర్ణంగా సహకరించాలని కోరుతూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, వనస్థలిపురం, ఎల్బీనగర్, పోలీస్ స్టేషన్ల సీఐ లకు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికులు, కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారం కోసం శాంతి యుతంగా రాష్ట్ర వ్యాప్తంగా బంధు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు నిరవధిక బంధు కార్యక్రమం కొనసాగుతుందని వారు గుర్తు చేశారు. తాము చేపట్టనున్న బంధు కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీ రాజకీయ నాయకులు, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్ల



అసోసియేషన్ సెంట్రల్ కమిటీ చైర్మన్ ఎస్.పరశురాం రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ.ప్రవీణ్, హెచ్. ఎఫ్ నగర్ జోన్ చైర్మన్ ఎస్. యాదగిరిది, దిల్ సుఖ్ నగర్ జోన్ చైర్మన్ సిహెచ్. అర్జున్ గౌడ్, బి. బంగారి, మల్లెల శ్రీనివాస్ యాదవ్, ఏ.శివ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు...

### చదువుల తల్లి స్థలం కోసం ఎంపీ అరవింద్ ధర్మదీక్ష

### జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 13

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిజామాబాద్ ఎంపీ చేపట్టనున్న ధర్మదీక్షకు ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని కోరారు. చదువుల తల్లి స్థలం కోసం, నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా స్థలం కేటాయించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలతో విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియాల్సిందిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురి ని అడిగిన వెంటనే వారు పిల్లల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేపియడం జరిగింది. కానీ స్థలం కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పక్కనే ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటికే నవోదయ పాఠశాల ప్రారంభమై అడ్మిషన్లు కూడా కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. జగిత్యాలలో కూడా సమయానికి స్థలం కేటాయించి ఉంటే ఇప్పటికి పాఠశాల ప్రారంభమై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నాయకుల నిర్లక్ష్యం వల్ల రెండు సంవత్సరాలుగా విద్యార్థులు నష్టపోతున్నారని, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని



అన్నారు. విద్యాభివృద్ధిలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. మే నెల 15వ తేదీ లోపు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని గడువు ఇచ్చామని, ఆలోపు చర్యలు తీసుకోకపోతే జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్మదీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయనున్నారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలు, రాయికల్ పట్టణం మరియు మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ భోగ శ్రావణి కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, రాయికల్ మండల్ అధ్యక్షులు ఆకుల మహేష్, రాయికల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి, 11వ వార్డ్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్,పాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి, కునారపు భూమేష్, రవీందర్ రెడ్డి, వేముల రాము, తోపారపు సురేష్, పటేల్ రాము, సమల్ల సతీష్,సింగని సతీష్,విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలం లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంఎల్ ఏ





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలకు రాయికల్ మండల ఉప్పుమడుగు కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో 38లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థులు తల్లి దండ్రులను ప్రోత్సహించి విద్యార్థుల చదువు పై శ్రద్ధ పెట్టేలా ఉపాధ్యాయులు చూడాలి. రాష్ట్రంలో విద్య అభివృద్ధి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా కస్తూర్బా పాఠశాల అభివృద్ధి కి నిధులు 38లక్షలు మంజూరు చేయటం జరిగింది. కస్తూర్బా పాఠశాల 4 కోట్ల తో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్నా..నేటి సమాజం లో విద్య తోనే వికాసం..నాణ్యమైన విద్య తోనే భీద మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వికాసం.. సామాజిక ఆర్థిక అసమానతలు విద్య తో తొలగిపోతాయి. గ్రామాల్లో పారిశుధ్యం పచ్చదనం పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ రాజి రెడ్డి,సర్పంచ్ లు తట్లపల్లి రాధిక శ్రీరామ్,కొత్తకొండ రోజా నవీన్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, కోలశ్రీనివాస్, సురేందర్ నాయక్,ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మా, డా.సత్యనారాయణఉప సర్పంచ్ అల్లెపు గంగాధర్, మాజీ సర్పంచ్ లు రాజమౌళి, ముత్తన్న,మాజీ ఉప సర్పంచ్ లు శ్రీనివాస్, తిరుపతి రావు, ఏఈ ప్రసాద్, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ సాయినగర్ కాలనీలో అగ్ని ప్రమాదం

కాప్రా, వార్త మిర్రర్, మే 13 : కాప్రా పరిధిలోని సాయినగర్ కాలనీలో టాటా మోటార్స్ సమీపంలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భవనం నుంచి ఎగిసిపడిన దట్టమైన నల్ల పొగతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం, సాయినగర్ కాలనీలో టాటా మోటార్స్ నిర్వహిస్తున్న ఒక షెడ్‌లో మధ్యాహ్న సమయంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. భారీగా ఎగిసిన నల్ల పొగ సమీప రహదారులు, నివాస ప్రాంతాలపై వ్యాపించి దూరం వరకు కనిపించింది.స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. మంటలు సమీప భవనాలు,పార్క్ చేసిన వాహనాలకు వ్యాపించకుండా అధికారులు పరిసర ప్రాంతాలను ఖాళీ చేయించారు.ఈ అగ్ని ప్రమాదానికి ఈవీ బ్యాటరీ పేలుడు కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఖచ్చితమైన కారణాన్ని నిర్ధారించేందుకు అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, దహన పదార్థాలు,ఇతర సాంకేతిక కారణాల వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు.

ఈ ఘటనలో ఎవరైనా గాయపడినట్లు, ప్రాణనష్టం జరగలేదని సమాచారం. భారీగా వ్యాపించిన పొగ మంటల తీవ్రత స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగించింది.ఈ ఘటన కారణంగా కుషాయిగూడ,కాప్రా ప్రాంతాల్లో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అత్యవసర సేవా వాహనాలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఘటనాస్థలికి చేరుకోవడంతో రద్దీ నెలకొంది.



# నీట్-2026 నిర్వహణపై తీవ్ర విమర్శలు

### ....విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రం ఆటలాడుతోంది : కూరెల్లి నాగరాజు గౌడ్




సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 13 : నీట్-2026 పరీక్షలో వెలుగుచూసిన పేపర్ లీకేజీ, అవకతవకల వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్ యువజన విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెల్లి నాగరాజు గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే జాతీయ స్థాయి పరీక్షను పారదర్శకంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షలకు పైగా విద్యార్థులు హాజరైన ఈ పరీక్షలో అక్రమాలు వెలుగుచూడటం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు.గతంలో జరిగిన నీట్ పేపర్ లీకేజీ ఘటనల నుంచి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదని, అదే నిర్లక్ష్యం ఇప్పుడు మరింత పెద్ద వివాదానికి దారితీసిందని ఆరోపించారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థపై కోచింగ్ మాఫియా ప్రభావం పెరిగిందని, అవినీతి కారణంగా నిజాయితీగా చదివిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. పరీక్ష రద్దు కావడంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, కోచింగ్ ఫీజులు, హాస్టల్ ఖర్చులు, ప్రయాణ వ్యయాలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అలాగే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ)లో సమూల మార్పులు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నీట్-2026 వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపి, విద్యార్థులకు ఎటువంటి అదనపు భారం లేకుండా మళ్లీ పరీక్ష నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.




# పాఠశాలలో సరస్వతి విగ్రహానికి భూమి పూజా

### విగ్రహ దాత లాల్చవుల రాజన్న

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం రోజున సరస్వతి విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యతిథులు మండల విద్యాధికారి రాఘవులు, ఆలూరు రాజానగరం, వీరపూర్ సర్పంచ్ లు నల్లాల స్వామి, భారతపు రాజేష్, దుండిగాల రామస్వామి, నాయకులు కొండపల్లి రవీందర్ రావులు.ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, నాయకులు రాజు, వెంకటేష్. కడతాల లక్షినారాయణ, గురులింగు వినయ్, ఉపసర్పంచ్ చల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్ మండలం లో ఆయిల్ పామ్ గెలల కోత ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట, ఆలూరు, వస్తాపూర్, బోర్నపల్లి గ్రామాల్లో 2022-23 సంవత్సరంలో నాటిన ఆయిల్ పామ్ తోటలలో ఉద్యాన శాఖ, లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఆయిల్ పామ్ గెలల కోత చేపట్టడం జరిగింది. ఈ సందర్బంగా ఉద్యాన అధికారి కె. స్వాతి మాట్లాడుతూ కిష్టంపేట గ్రామంలోని రైతులు చింతల రాజేశ్వరరెడ్డి తోటలో 6 క్వింటాళ్లు, తంగెల గంగారాం తోటలో 8క్వింటాళ్ళు , ఆలూరు గ్రామంలోని రైతు ఎలిపెద్ది రాజు తోటలో 3 క్వింటాళ్ళు, వస్తాపూర్ గ్రామంలోని రైతు నారాయణరెడ్డి తోటలో ఒక టన్ను, ఆయిల్ పామ్ గెలల కోత చేయడం జరిగింది. రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని, కోతుల బెడద ఉండదు, అకాల వర్షాలకు నష్టం వాటిల్లని పంట. ప్రస్తుతం టన్ను గెలల ధర రూ. 23,500/- గా ఉంది. మొక్కలు మరియు డ్రిప్ సదుపాయంపై సబ్సిడీ కలదు. ఎకరానికి సంవత్సరానికి రూ. 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లించబడును. 19993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలల కొనుగోలు చేపట్టబడును. రైతులు పక్వ దశకు వచ్చిన నారింజ రంగు గెలలనే కోయవలెను అని ఉద్యాన అధికారి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె. స్వాతి, ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, లోహియా కంపెనీ క్లస్టర్ అధికారి రమేష్, క్షేత్ర సిబ్బంది రాజేష్, కుమార్ డ్రిప్ కంపెనీ సిబ్బంది సురేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# పేదల పాలిట వరంగా సీఎం రిలీఫ్ ఫండ్

### - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి, మే 13 వార్త మిర్రర్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతోందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెల్దండ మండలం రాఘయిపల్లి గ్రామానికి చెందిన మల్లేష్ తండ్రి కృష్ణయ్య ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.14,000 చెక్కును బుధవారం గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అవసర సమయంలో ఈ నిధి ఎంతో మంది కుటుంబాలకు ఊరటనిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ జడ్పీటీసీ ద్యాప విజిత రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీపీ పుట్ట రామ్ రెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్, వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జోగయ్య, రాఘయిపల్లి ఉప సర్పంచ్ కొండల్, వార్డు సభ్యులు ఆనంద్, నరేష్, సీనియర్ నాయకులు నగేష్, రాజు, ప్రవీణ్, సుమన్ నాయక్, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాతగా సమంత

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత . తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత (%ఖుఝుఖత్ర్హు%). ఏ మాయ చేశావే సినిమాతో కుర్రకారులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న సామ్.. ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఆయా భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇప్పటివరకు సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన సామ్ ఇక నుంచి తనలోని నిర్మాతను కూడా అందరికీ పరిచయం చేసేందుకు రెడీ అయింది. సామ్ పేరుతో హెూం ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించింది. ఇదే విషయాన్ని ప్రకటిస్తూ ఓ వీడియో షేర్ చేసింది. నా ప్రొడక్షన్ హౌస్‌ని ప్రకటించినందుకు సంతోషిస్తున్నా. సామాజిక అంశాలు, వాటి సంక్లిష్టత గురించి మాట్లాడే కథలను ఆహ్వానించే, వాటిని ప్రోత్సహించే ప్లాట్‌ఫాం ఇది. చిత్రనిర్మాతలు అర్థవంతమైన, ప్రామాణికమైన, విశ్వవ్యాప్తమైన కథలను చెప్పడానికి ఒక వేదిక. కొత్త తరం ఆలోచనలు, భావోద్వేగాలను ప్రతిబింబించే కంటెంట్‌ను అందించడమే ఉద్దేశం. నాకు ఇష్టమైన పాటల్లో ఒకదాని నుండి ప్రేరణ పొందిన.. బ్రౌన్ గర్ల్ ఇప్పుడు పోటీలో ఉంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది సామ్. సామ్ ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. మరోవైపు అమెరికన్ ఫిల్మ్ చెన్నై స్టోరీస్‌లో కూడా నటిస్తోంది.

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ సీక్రెట్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. గూఢచారి పాత్రలో ఆయన నటించడం ఇదే తొలిసారి. ఈ సినిమాలో కల్యాణ్‌రామ్ 90 రకాల కాస్ట్యూమ్స్‌తో కనిపిస్తారని డిజైనర్ రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ వివరించగానే హీరో లుక్స్ డిఫరెంట్‌గా ఉండాలని అర్థమైంది. ఇందులో హీరో భారతీయుడు. అయినా బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. కొన్ని దుస్తుల్లో అచ్చమైన భారతీయత కనిపిస్తుంది' అని తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ సీక్రెట్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. గూఢచారి పాత్రలో ఆయన నటించడం ఇదే తొలిసారి. ఈ సినిమాలో కల్యాణ్‌రామ్ 90 రకాల కాస్ట్యూమ్స్‌తో కనిపిస్తారని డిజైనర్ రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ వివరించగానే హీరో లుక్స్ డిఫరెంట్‌గా ఉండాలని అర్థమైంది. ఇందులో హీరో భారతీయుడు. అయినా బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. కొన్ని దుస్తుల్లో అచ్చమైన భారతీయత కనిపిస్తుంది' అని తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.

# 90 కాస్ట్యూమ్స్‌లో

ఆ రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణ సినిమాలు నెలకు ఒకటి చొప్పున విడుదలయ్యేవి. ఆమాటకొస్తే నెలకు రెండుమూడు సినిమాలు విడుదలైన దాఖలాలు కూడా ఉన్నాయి. చిరంజీవి, బాలకృష్ణ కూడా ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసేవాళ్లు. ఇప్పటి హీరోలు ఏడాదికి ఒక సినిమా చేయటమే గొప్ప. అయితే హీరో నానిని మాత్రం అందులో మినహాయించాలి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టిన నాని 'అష్టాచెమ్మా'తో హీరోగా మారి 15ఏళ్లు. ఈ పిరియడ్‌లో 30కి పైగా సినిమాల్లో హీరోగా చేసేశాడు. అంటే రమారమి ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేశాడన్నమాట. ఈ విషయంలో నానిని ఎవరైనా అభినందించాల్సిందే. ఈ స్పీడ్‌ని నేటికీ నాని కొనసాగిస్తూనేవున్నాడు. ఉదాహరణకు నాని నటించిన 'హాయ్ నాన్న' ఈ మధ్యే విడుదలైంది. ఆ సినిమా వేడి చల్లారకముందే తను నటిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా కూడా విడుదలకు రెడీ అయ్యిందని సమాచారం. వచ్చే నెలలోనే ఈ సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. నానితో 'అంటే సుందరానికి' లాంటి ఫీల్‌గుడ్ మూవీని తీసిన వివేక్ ఆత్రేయ దర్శకుడు కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బెజాయ్ సంగీత దర్శకుడు. ఏదేమైనా.. సినిమాలు వేగంగా చేస్తూ, ఎంతోమంది సినీ కార్మికులకు పని కల్పిస్తున్న నానీని నిజంగా మెచ్చుకోవాల్సిందే.



# వచ్చే నెలలో కొత్త హంగామా



# సలార్ రన్‌టైం ఎంతో తెలుసా..?

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా సలార్ . యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటీవలే ట్రైలర్‌ను కూడా విడుదల చేయగా.. నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. కాగా సలార్ రన్‌టైంకు సంబంధించిన వార్త ఇప్పుడు ఫిలింనగనర్ సర్కిల్ లో హల్ చల్ చేస్తోంది. సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సలార్ కి సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా కావడం, లెంగ్తీ రన్ టైం ఉండటం.. సినిమాపై హైప్ మరింత క్రియేట్ చేస్తోంది. కేజీఎఫ్, కాంతార సినిమాలకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందించిన రవి బస్రూర్ ఈ సినిమాకు పనిచేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్వీరాజ్ సుకుమారన్ హెూం బ్యానర్ పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేయనుండగా.. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను విడుదల చేస్తుంది. అనిల్ తడని నార్తిండియాలో ఈ సినిమాను విడుదల చేయనుండగా.. ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తుంది.